

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరావేద్దాం !




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 268 పేజీలు - 08 వెల - 05/-

గురువారం 24-09-2026




# ఏపీలో నాలుగు కొత్త కమిషనరేట్లు!

- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కీలక నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గం
- రాష్ట్రానికి రూ.22,171.84 కోట్ల భారీ పెట్టుబడులకు ఆమోదం, 19,739 మందికి ఉపాధి
- మచిలీపట్నంలో రూ.8,000 కోట్లతో గోవా షిప్‌యార్డ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరంలో కొత్త పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయాలు తీసుకుంది. బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కేవలం ఒక్క సమావేశంలోనే ఏకంగా రూ.22,171.84 కోట్ల విలువైన భారీ పెట్టుబడులకు

## జూరాలకు నీటి విడుదల!

● డీకే శివకుమార్‌తో సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌లో చర్చ

- జూరాలకు 5 టీఎంసీల నీటి విడుదలకు కర్ణాటక సానుకూలం
- ఎండుతున్న పంటలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ
- నీటి విడుదలపై బెంగళూరులో తెలంగాణ మంత్రుల భేటీ



తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అక్కడ ఎండిపోతున్న సాగు పంటలను కాపాడటానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. దీనికోసం కర్ణాటకలోని నారాయణపూర్ రిజర్వాయర్ నుండి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు అయిదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ఆ రాష్ట్ర సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. నీటి విడుదలకు అంగీకరించారు. దీనికోసం రేవంత్ రెడ్డి స్వయంగా డీకే శివకుమార్ కు ఫోన్ చేశారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలు అనుకూలించట్లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటోంది. చెరువులు, కుంటలలో నీటి మట్టాలు గణనీయంగా అడుగంటాయి.

## ఎన్నికల కమిషన్‌లో విభేదాలు..?

- ఈసీలో విభేదాలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన బీజేపీ
- 'ఓట్ల చోరీ' ఆరోపణల్లో వాస్తవం లేదని సంబిత్ పాత్రా వెల్లడి
- ఓట్ల తొలగింపుతో బెంగాల్‌లో తామే ఎక్కువ నష్టపోయామని వెల్లడి
- కమిషనర్ల మధ్య చర్చలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వ్యాఖ్య
- ఎన్నికల్లో గెలవలేకే సంస్థలపై కాంగ్రెస్ దాడి చేస్తోందని ఆరోపణ





ఎన్నికల కమిషన్ (ఈసీ)లో విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలపై బీజేపీ స్పందించింది. కమిషనర్ల మధ్య అధికారిక చర్చలు, సంప్రదింపులు జరగడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని స్పష్టం చేసింది. ఓటర్ల

మిగతాది 2లో

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరం వైపు వేగంగా పయనం
- ఈ రాత్రికి కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం
- విశాఖపట్నం, గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుందని అంచనా
- తీర ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తం



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం, రాగల కొన్ని గంటల్లో తీరాన్ని తాకనుంది.

మిగతాది 2లో

## రైతుల పోరాటం ఫలించింది: కేటీఆర్

● జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం ● పోరాడితో పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్ ● రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య



జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్

మిగతాది 2లో

## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!

ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్

2




కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు తొలి విడతలో న్యాయం

-35,544 మంది బోనఫైడ్ లబ్ధిదారుల గుర్తింపు

● బాధితుల నుంచి బాండ్ల సేకరణకు 20 ప్రత్యేక బృందాలు ఏర్పాటు ● బాండ్ల జిరాక్స్ కాపీలు బాధితులు ప్రత్యేక బృందాలకు అప్పగించాలి ● 22 ఏ నిషేధిత భూముల జాబితాను తొలగించే ఏర్పాట్లు ● అగ్రిగోల్డ్ పై స్టేట్ లెవెల్ కమిటీ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్



అగ్రిగోల్డ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం కల్పించేలా, వెనువెంటనే మంత్రుల సబ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ వారంలో రెండోసారి అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేశాం. ఈసారి అన్ని శాఖలను సమన్వయంతో స్టేట్ లెవెల్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు వీలైన దారులను వెతుకుతున్నామని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు, అగ్రిగోల్డ్ పై ప్రభుత్వం నియమించిన మంత్రుల సబ్ కమిటీ సభ్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు. బుధవారం సచివాలయంలో అగ్రిగోల్డ్ పై మంత్రుల

మిగతాది 2లో

## కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలు?

క్లారిటీ ఇచ్చిన అధికారులు..!

● 'సర్' సహా అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే తీసుకున్నామన్న ఈసీ ● ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు చెప్పారన్న వార్తలను ఖండించిన అధికారులు ● కొన్ని అంశాలపై వారు పరిశీలనలు మాత్రమే చేశారని వెల్లడి ● 14 సందర్భాల్లో అభ్యంతరాలంటూ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ● ఓటర్ల జాబితా కచ్చితత్వమే 'సర్' లక్ష్యమని స్పష్టీకరణ




ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సహా ఎన్నికల సంఘం తీసుకున్న అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పలు నిర్ణయాలపై రికార్డులో అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై తమ అభిప్రాయాలను

మిగతాది 2లో



2లో

## పెన్షనర్లకు శుభవార్త..

- ఏపీలో రిటైర్డ్ ఉద్యోగులకు పెరిగిన అదనపు పెన్షన్
- 70, 75 ఏళ్లు నిండిన వారికి పెరిగిన ప్రయోజనం
- 70 ఏళ్లకు 10%, 75 ఏళ్లకు 15 శాతానికి పెంపు
- డిసెంబర్ నెల పెన్షన్ నుంచి కొత్త రేట్లు వర్తింపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు అందించింది. 70, 75 ఏళ్లు నిండిన పెన్షనర్లకు అందించే అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ (అదనపు పెన్షన్) శాతాన్ని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, 70 ఏళ్లు నిండిన

# ఎన్నికల కమిషన్‌లో విభేదాలు..? స్పందించిన బీజేపీ

ప్రజాస్వామ్యానికి నిదర్శనమని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా సవరణ విషయంలో విపక్షాలు చేస్తున్న 'ఓట్ల చోరీ' ఆరోపణలను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలను ఉదాహరణగా చూపారు. "ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కానీ బెంగాల్‌లో అత్యధికంగా ఓట్లు తొలగించిన 20 స్థానాల్లో 13 సీట్లను టీఎంసీ గెలుచుకోగా, బీజేపీ కేవలం 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అలాంటప్పుడు మేము ఎలా లబ్ధి పొందుతాం?" అని ఆయన ప్రశ్నించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని షంషేర్ గంజ్ నియోజకవర్గంలో అత్యధికంగా 91,712 ఓట్లు తొలగించగా, అక్కడ టీఎంసీ అభ్యర్థే గెలిచారని, ఆ ఎన్నికల్లో బీజేపీ కనీస పోటీ ఇవ్వలేకపోయిందని గుర్తుచేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు అభ్యంతరం వ్యక్తం చేశారని ఓ పత్రికలో కథనం వెలువడిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. దీనిపై సంబిత్ పాత్రా స్పందిస్తూ, కమిషనర్ల మధ్య చర్చలు జరిగిన మాట వాస్తవమేనని, అయితే చర్చల అనంతరం అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారని ఈసీ స్వయంగా వివరణ ఇచ్చిందని తెలిపారు. ఇదే ప్రజాస్వామ్య సౌందర్యం అని ఆయన వ్యాఖ్యానించారు. 2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల తిరస్కరణకు గురవుతున్న కాంగ్రెస్, ఇతర విపక్షాలు, ఎన్నికల్లో గెలవలేక ఈసీ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై దాడులకు దిగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ పరిణామంతో కోస్తా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

ప్రస్తుతం ఈ వాయుగుండం గత ఆరు గంటలుగా గంటకు 5 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోంది. ఇది కళింగపట్నానికి ఆగ్నేయంగా 50 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి 120 కిలోమీటర్ల దూరంలో, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పూరీకి ఇది 250 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించి, ఈ రోజు రాత్రి 8:30 నుంచి 11:30 గంటల మధ్య విశాఖపట్నం - గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుంది. ముఖ్యంగా కళింగపట్నానికి అత్యంత సమీపంలో ఇది భూభాగాన్ని తాకుతుందని అధికారులు స్పష్టం చేశారు. తీరం దాటే సమయంలో కూడా ఇది తీవ్ర వాయుగుండంగానే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లవద్దని, తీర ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా సిద్ధం చేశారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు తొలి విడతలో న్యాయం

వెనువెంటనే మంత్రుల సబ్ కమిటీ సమావేశాలు



జరుగుతున్నాయి. ఈ వారంలో రెండోసారి అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేశాం. ఈసారి అన్ని శాఖలను సమన్వయంతో స్టేట్ లెవెల్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు వీలైన దారులను వెతుకుతున్నామని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు, అగ్రిగోల్డ్ పై ప్రభుత్వం నియమించిన మంత్రుల సబ్ కమిటీ సభ్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు. బుధవారం సచివాలయంలో అగ్రిగోల్డ్ పై మంత్రుల సబ్ కమిటీతో స్టేట్ లెవెల్ కమిటీ మీటింగ్ జరిగింది. సీసీఎల్ఏ తో పాటు పోలీస్, మున్సిపల్, అటవీ, స్టాంప్లు రిజిస్ట్రేషన్లు శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అగ్రిగోల్డ్ పరిస్థితి, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ని సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మీడియాతో శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ.. " అగ్రిగోల్డ్ లో పెట్టుబడి పెట్టి బాండ్స్ ఉన్న వారు వారి ఒరిజినల్ ను చూపించి జిరాక్స్ ను ప్రత్యేక బృందాలకు ఇవ్వాలి. వాటిని ప్రత్యేక బృందాలు అటెస్ట్ చేస్తాయి. మొత్తం 20 ప్రత్యేక బృందాలను దీనికోసం నియమించాం. ఆంధ్రప్రదేశ్లో 7 తెలంగాణలో 3 తో పాటు ఇతర రాష్ట్రాల్లో మరో 10 బృందాలు ఈ బాండ్ల సేకరణకు రెండు, మూడు రోజుల్లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తాయి. అగ్రిగోల్డ్ బాధితులు బాండ్ల జిరాక్స్ లు ఇచ్చి ప్రభుత్వానికి తగువిధంగా సహకరించాలి.

లిలి అగ్రిగోల్డ్ గతంలో సేకరించిన భూముల్లో గతంలో ప్లాంటేషన్ జరిగింది. రకరకాల మొక్కలను వేశారు. దీనిపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, ప్లాంటేషన్ మొత్తాన్ని ఆడిట్ చేయనున్నారు. అక్కడున్న వృక్ష సంపద అసలు విలువను లెక్క కడతారు. దీంతోపాటు అగ్రిగోల్డ్ మున్సిపల్ ఏరియాల్లో వేసిన లే అవుట్ల పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షించేందుకు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. లిలి అగ్రిగోల్డ్ ప్లాట్లను కొని, రిజిస్ట్రేషన్ చేసుకున్న బోనోఫైడ్ ( ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్లు పూర్తయిన వారు ) లబ్ధిదారులకు మొదటి దశలో పూర్తిగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ భూములు 22 ఏ లో ఉన్నాయి. వాటిని నిషేధిత భూములు నుంచి తొలగించి, న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా చూసేలా జిల్లాల కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నాం. మొత్తం 42,531మంది పాట్ల లబ్ధిదారుల్లో 35,544 మంది బోనోఫైడ్ లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించాం. 6,989 మంది డబ్బులు పూర్తిస్థాయిలో చెల్లించారు గాని రిజిస్ట్రేషన్లు జరగలేదు. వారికి రెండో విడతలో న్యాయం జరిగేలా చూస్తాం. లిలి ఇక మీద అగ్రిగోల్డ్ మీద సబ్ కమిటీ సమావేశాలు వేగవంతంగా ఉంటాయి. కమిటీ సమావేశాల్లో తీసుకుని నిర్ణయాలు వేగంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం. అగ్రిగోల్డ్ విషయంలో నష్టపోయిన ప్రతి లబ్ధిదారుడికి కచ్చితంగా న్యాయం జరిగేలా చర్యలు చేపడతాం" అన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు, హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు పాల్గొన్నారు.

# జూరాలకు నీటి విడుదల వేగవంతం

మహబూబ్‌నగర్ జిల్లా తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటోంది. చెరువులు, కుంటలలో నీటి మట్టాలు గణనీయంగా అడుగంటాయి. పచ్చని పైర్లు కళ్లముందే ఎండిపోతున్నాయి. చేతికి అందిన పంటను రక్షించుకోవడానికి అందుబాటులో ఉన్న నీళ్లు చాలట్లేదు. ఈ పరిస్థితుల్లో కర్ణాటక నారాయణపూర్ జలాశయంపై ఆధారపడటం మినహా తెలంగాణ ముందు ఇతరత్రా మార్గాలు లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి.. డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడారు. అయిదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. నీటి విడుదలకు చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నీటి విడుదల ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి, అధికారికంగా ఓ వినతి పత్రాన్ని అందజేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని బెంగళూరుకు పంపింది. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, టీ మేఘారెడ్డి, జీ మధుసూదన్ రెడ్డి ఉన్నారు. బెంగళూరులో డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు వారంతా. జూరాల ప్రాజెక్టు పరిధిలోని పంటలను రక్షించేందుకు వీలుగా విడతలవారీగా అయిదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. అంతకుముందు సచివాలయంలో రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో సమావేశం అయ్యారు. నారాయణపూర్ నుండి విడుదల చేసే నీరు జూరాలకు చేరడానికి కనీసం మూడు రోజుల సమయం పడుతుందని, ఈ నేపథ్యంలో తక్షణమే నీటిని విడుదల చేసేలా కోరాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వారికి సూచించారు. 2019లో కూడా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థన మేరకు కర్ణాటక ప్రభుత్వం జూరాలకు 2.5 టీఎంసీల నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే.

# కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలు?

(మొదటి పేజీ తరువాయి)

## క్లారిటీ ఇచ్చిన అధికారులు..!

అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై తమ అభిప్రాయాలను మాత్రమే వెల్లడించారని, వాటిని కమిషన్ పరిశీలించిందని పేర్కొంది. ఇటీవల 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం.. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొంది. తమకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం, ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై వారు అభ్యంతరాలు తెలిపినట్లు కథనం పేర్కొంది. ఎన్నికల సంఘం మాత్రం ఈ వాదనలను ఖండించింది. ఈసీ వర్గాల ప్రకారం.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదంతోనే నిర్ణయాలు తీసుకున్నారు. కమిషన్ తీసుకున్న నిర్ణయాలపై ముగ్గురి సంతకాలు ఉంటాయని తెలిపింది. కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు ఉంటే మెజారిటీ నిర్ణయం అమల్లోకి వస్తుందని నిబంధనలు చెబుతున్నాయి. అయితే 'సర్' సహా అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈసీ వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. 'సర్' వల్ల కొందరి ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యే అవకాశం ఉందంటూ ప్రతిపక్ష నేతలు గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితా కచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది.

# సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి "అత్యంత ప్రమాదకరం" అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

# పెన్షనర్లకు శుభవార్త..

(మొదటి పేజీ తరువాయి)

నిండిన పెన్షనర్లకు ఇచ్చే అదనపు పెన్షన్‌ను ప్రాథమిక పెన్షన్ (బేసిక్ పెన్షన్)పై 7 శాతం నుంచి 10 శాతానికి పెంచారు. అలాగే, 75 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ప్రస్తుతం ఉన్న 12 శాతం నుంచి 15 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నూతన రేట్లు 2026 డిసెంబర్ నెల పెన్షన్ నుంచి వర్తించనున్నాయి. పెరిగిన పింఛన్లను 2027 జనవరి 1 నుంచి చెల్లిస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, 80 ఏళ్లు, ఆపైబడిన వారికి ఇచ్చే అదనపు పెన్షన్ రేట్లలో ఎలాంటి మార్పు లేదని పేర్కొంది. 11వ పీఆర్సీలో భాగంగా 2022లో ఈ అదనపు పెన్షన్ రేట్లను తగ్గించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వాటిని పునరుద్ధరించాలని ఏపీ జేఏసీ అమరావతి వంటి ఉద్యోగ సంఘాలు సుమారు మూడేళ్లుగా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 5న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. అయితే, ఈ ప్రయోజనం కేవలం విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని, సామాజిక భద్రతా పెన్షన్ల పథకానికి దీనికి ఎటువంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు.

# రైతుల పోరాటం ఫలించింది: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

# ఏపీలో నాలుగు కొత్త కమిషనరేట్లు

ద్వారా, రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పాన్ని చాటిచెప్పింది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 19,739 మంది యువతకు ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులకు రెండు డీఏలకు ఆమోదం తెలపడంతోటు, రాష్ట్రంలో కొత్తగా 4 పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్ సమావేశానంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

### జగన్ పై మంత్రి ఫైర్

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి, గత వైసీపీ ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒకవైపు చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తూ, రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తుంటే, మరోవైపు ఐదేళ్ల విఫల నాయకుడు జగన్ రాష్ట్రంలో విధ్వంసం, అలజడి సృష్టించి పెట్టుబడిదారులను భయపెట్టాలని చూస్తున్నారు. గొడ్డలి పార్టీ నాయకుడి చర్యలు అత్యంత శోచనీయం. ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతీర్పును గౌరవించకుండా అసెంబ్లీకి రాకుండా, తన ఇంటినే అసెంబ్లీగా మార్చుకుని, సొంత పత్రిక ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి రాజకీయ పరిస్థితి దేశంలో మరే రాష్ట్రంలోనూ ఉండదు" అని పార్థసారథి తీవ్రంగా ధ్వజమెత్తారు. డీఎస్సీ నియామకాల విషయంలో కూడా చిన్న సమస్యలను పట్టుకుని యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళ్లి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు.

### కృష్ణా జిల్లాకు వరం.. మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డ్

కేబినెట్ నిర్ణయాల్లో అత్యంత కీలకమైనది కృష్ణా జిల్లాకు దక్కిన భారీ వరం. రక్షణ రంగంలో ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థ అయిన గోవా షిప్‌యార్డ్, మచిలీపట్నంలో తమ నౌకా నిర్మాణ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.8,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ప్రభుత్వం ఈ సంస్థకు 400 ఎకరాల భూమిని, 1.7 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని కేటాయించింది.

ఇప్పటికే రూ.30,000 కోట్ల ఆర్డర్లతో ఉన్న ఈ సంస్థ వెంటనే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని, దీనివల్ల ఒకవైపు పోర్టు, మరోవైపు షిప్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లతో కృష్ణా జిల్లా స్వరూపమే మారిపోతుందని మంత్రి పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కృషి చేసిన సీఎం చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### పారిశ్రామిక, శాంతిభద్రతలపై కీలక నిర్ణయాలు

పరిశ్రమలకు పెద్దపీట: ఎలక్ట్రానిక్స్ రంగంలో అగ్రగామి సంస్థ 'డిక్సన్', గత ప్రభుత్వ హయాంలో ఎంఓయూ చేసుకుని వెనక్కి వెళ్లిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో మళ్లీ ముందుకు వచ్చిందని మంత్రి తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ రంగంలో రాష్ట్రాన్ని హబ్‌గా మార్చే 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు ప్రభుత్వం వసతులు కల్పించనుంది.

కొత్త పోలీస్ కమిషనరేట్లు: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మారుతున్న నేరాల స్వరూపాన్ని ఎదుర్కొనేందుకు తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరం కేంద్రాలుగా నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఐజీ/డీఐజీ స్థాయి అధికారి కమిషనర్‌గా వ్యవహరిస్తారు. దీంతోపాటు సైబర్, సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో 20 మందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నారు.

ఉద్యోగులకు డబుల్ బొనాంజా: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం చంద్రబాబు తీపికబురు అందించారు. వారికి 1.7.2024 నుంచి 2.73%, 1.1.2025 నుంచి 1.82% చొప్పున రెండు విడతల కరవు భత్యం (డీఏ) మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

### అమరావతి పునరుజ్జీవం.. రైతులకు న్యాయం

అసెంబ్లీకి రూ.661 కోట్లు: అమరావతిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో, తెలుగు ప్రజలు గర్వపడేలా శాసనసభ భవనం నిర్మించేందుకు రూ.661 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. రాజధానిలోని గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కోసం మరో రూ.1,543.98 కోట్లను కేటాయించారు.

చిన్న రైతులకు భరోసా: భూ సమీకరణ పథకం కింద ఎకరం కంటే తక్కువ భూమి ఇచ్చిన రైతులకు కూడా ఎకరాకు వర్తించే విధంగా వార్షిక కౌలు (యాన్యుటీ) చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది రాజధాని రైతులకు ఎఎని ఊరటనిచ్చే నిర్ణయం.

### ఇతర ముఖ్యమైన నిర్ణయాలు

మద్యం పాలసీ: మద్యం దుకాణాల లైసెన్సులను పునరుద్ధరిస్తూ, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. తొలిసారి ఉల్లంఘిస్తే రూ.10 లక్షల జరిమానా, రెండోసారి లైసెన్స్ రద్దు చేయాలని నిర్ణయించారు.

షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ: మూతపడిన సహకార చక్కెర కర్మాగారాల (చోడవరం, గోవాడ మొదలైనవి) సమస్యల పరిష్కారానికి, రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం రుణం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

సామాజిక మీడియా పాలసీ: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు 'సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పాలసీ'కి ఆమోదం తెలిపారు. ఫాలోవర్ల సంఖ్య ఆధారంగా వారికి పారితోషికం చెల్లిస్తారు. న్యాయాధికారుల పదవీ విరమణ: న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ఆర్డినెన్స్ ముసాయిదాకు ఆమోదం తెలిపారు. భూ కేటాయింపులు: సాగర్మాల ప్రాజెక్టుల కింద భూసేకరణకు ఏపీఐఐసీకి రూ.2,500 కోట్ల టర్మ్ లోన్ వినియోగానికి, విజయనగరంలో మిల్లెట్ల ప్రాసెసింగ్ యూనిట్ కోసం డీఆర్‌డీఏకు ఉచితంగా భూమి కేటాయింపు వంటి అనేక నిర్ణయాలు తీసుకున్నారు. సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్లు: వార్డు సచివాలయాల్లోని పలు కేటగిరీల ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు కల్పించేందుకు,

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమావేశం

దొర్నిపాడు సెప్టెంబర్ 23 పల్లి వెలుగు న్యూస్  మండల కేంద్రమైన ఎంపీడీవో



కార్యాలయం నందు బుధవారం ఎంపీడీవో సావిత్రి ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవోతెలిపారు,ఈసందర్భంగఆమె మాట్లాడుతూ గ్రామాల నుండి వివిధ రకాల పింఛన్ల కొరకు వస్తున్న దరఖాస్తుల పరిశీలన,స్వచ్ఛత కార్యక్రమము చెత్త బండికి సంబంధించి స్వచ్ఛరతము ,స్వర్ణ గ్రామ సిబ్బంది పనితీరు, తాగునీటి సమస్య ,వీధి దీపాలకు సంబంధించి, పంచాయతీ కార్యదర్శులతో చర్చించినట్లు ఆమెతెలిపారు,ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు వారి కికేటాయించిన గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారిసమస్యలనుతెలుసుకుంటూప్రభుత్వపనితీరుపథకాలను గురించివారికివివరించాలన్నారు ప్రజలకుఅవసరమైన కార్యక్రమాలను గ్రామాల్లో చేపట్టి వారికి అవగాహన కల్పించాలని ఆమె వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో చంద్రమౌళి గ్రామాలపంచాయతీకార్యదర్శులు,కార్యాలయసిబ్బందిపాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి:పీడీ

మహానంది, పల్లె వెలుగు  చెంచు గూడెంలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి



పరిష్కరించడానికి కృషి చేస్తామని హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్ పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలోని చెంచు గూడెంను హౌసింగ్ పీడీ సందర్శించారు. విద్యుత్ సమస్యపై ఫిర్యాదు చేయడంతో సందర్శించామని చెప్పారు. గూడెంను సందర్శించి గూడెం పెద్ద వీరన్నను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని తెలిపారు. పీడీ వెంట హౌసింగ్ ఏఈ షఫీ, బీసీ సంఘం నాయకుడు పాశం శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బ్యాటరీ మాయం

మహానంది, పల్లె వెలుగు  మహానందిలో పారిశుద్ధ్య పనులకు ఉపయోగించే ట్రాక్టర్ బ్యాటరీ



చోరీకి గురైంది. గ్రామంలో పనులు నిర్వహించేందుకు ట్రాక్టర్ను స్టార్ట్ చేయడానికి వెళ్లగా, అది కాకపోవడంతో బ్యాటరీ మాయమైనట్లు గుర్తించారు. పంచాయతీ కార్యదర్శి బదిలీ కావడంతో ప్రస్తుతం మహానందిలో ఇన్చార్జ్ పాలన కొనసాగుతోంది.దీంతో పట్టించుకునే నాథుడు కరువవడంతోనే గుర్తుతెలియని వ్యక్తులు చేతివాటం ప్రదర్శించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టాక్టర్ పక్కనే పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సేకరించే రిక్షాను కూడా పక్కన పెట్టడంతో తుప్పుబట్టి శిథిలావస్థకు చేరిందన్నారు.

## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు నయం





బనగానపల్లె, సెప్టెంబర్ 23, పల్లెవెలుగు ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల రీజనల్ డైరెక్టర్ నాగమణి నాయక్ బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణి లు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పెద్ద పీర్ల చావిడి వద్ద జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపి నియోజకవర్గ నాయకురాలు బీసీ ఇందిరా రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ హంసానంద సరస్వతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ నాగమణి నాయక్ ,డాక్టర్ వాణి, ఆయుర్వేద సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా వైద్యుల సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన ఆ యుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయం చేయవచ్చన్నారు. ఆయుర్వేద మందులతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే రో గాలు దరిచేరవని, నిద్రలేమితో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు. ప్రతి దానికి ఇంగ్లీష మందులు వాడటం ద్వారా లివర్, కి డ్నీ లాంటి అవయువాలు దెబ్బతినే ప్రమాదం ఉందని సూచించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఆయుర్వేదంలో అనేక రుగ్మతలు రూపుమాపిన చరిత్ర ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ఉపసర్పంచ్ బురానుద్దీన్, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం ,టిడిపి నాయకులు రాయలసీమ సలాం, యర్రబోలు పవన్ కుమార్ రెడ్డి ,అల్తాఫ్ హుస్సేన్, రహీం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరావేద్దాం !

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్ రెడ్డి పిలుపు.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 23న నంద్యాల అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు జరిగిన 14 వార్డు నుండి 28 వార్డుల కు పార్టీ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. నంద్యాల గడ్డపై మరోసారి వైఎస్సార్సీపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్రెడ్డి పిలుపునిచ్చారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. "నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తే నంద్యాల గడ్డపై వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయం" అని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అమృతరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిరుపతి, వైసిపి రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర ఎస్టీ సెల్ సభ్యులు ఆంజనేయులు,రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా సెక్రెటరీ దేవనగర్ భాష, నంద్యాల అసెంబ్లీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, భారతి కాలేజ్ చైర్మన్ నాగేశ్వరరావు, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, నంద్యాల అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు హుస్సేనమ్మ,మాజీ కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి, రహమతుల్లా, పార్థుడు,భాస్కర్, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, సాయిరాం రెడ్డి, మేసా చంద్రశేఖర్, శ్రీరాములు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బయోచార్‌తో భూసార పరిరక్షణకు ప్రాధాన్యత.

**● పంట అవశేషాలను సద్వినియోగం చేసుకుని రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి. ● నంద్యాల జిల్లాలో తొలిసారిగా పైలట్ ప్రాజెక్టుకు కార్యాచరణ. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భూసార పరిరక్షణతో పాటు పంట అవశేషాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు బయోచార్ వినియోగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. నంద్యాల జిల్లాలో ఈ తరహా కార్యక్రమాన్ని తొలిసారిగా చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆమె అధికారులను, సంబంధిత కోర్ టీమ్ సభ్యులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో బయోచార్ వినియోగం, భూసార పరిరక్షణ, పంట అవశేషాల సద్వినియోగంపై సంబంధిత కోర్ టీమ్‌తో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా బయోచార్ తయారీ విధానం, వ్యవసాయ భూముల్లో దాని వినియోగం, రైతులకు కలిగే ప్రయోజనాలపై సమగ్రంగా చర్చించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణంలోకి కార్బన్ ఉద్గారాలు పెరిగే




అవకాశం ఉన్నందున, వాటిని సద్వినియోగం చేసుకునే ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

'కోంటికి' వంటి పరికరాలను ఉపయోగించి ఆక్సిజన్ పరిమిత పరిస్థితుల్లో పంట అవశేషాలను ప్రాసెస్ చేసి బయోచార్‌గా మార్చే విధానాన్ని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. బయోచార్‌ను తగిన మోతాదులో సేంద్రియ ఎరువులతో కలిపి వ్యవసాయ భూముల్లో వినియోగించడం ద్వారా నేల నాణ్యత, సేంద్రియ పదార్థాల స్థాయిని మెరుగుపరిచే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. భూసార పరిరక్షణతో పాటు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

నంద్యాల జిల్లాలో తొలిసారిగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించి, దాని ఫలితాలను శాస్త్రీయంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఫోర్ రెడ్డి ఫౌండేషన్, క్లైమిత్ర అండ్ సర్కులారిటీ బయో తరఫున జిల్లావ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు రూపొందించాల్సిన ప్రతిపాదనలను వారం రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

కోర్ టీమ్ సభ్యులు అందించే సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని, రాబోయే 3 నుంచి 6 నెలల్లో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాన్ని అమలు చేసి, దాని ఫలితాలను అంచనా వేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. బయోచార్ నేలలో కార్బన్‌ను స్థిరీకరించడంతో పాటు దీర్ఘకాలికంగా నేల నాణ్యతను మెరుగుపరిచే సామర్థ్యం కలిగి ఉందని వివిధ అధ్యయనాలు సూచిస్తున్న నేపథ్యంలో, నంద్యాల జిల్లాలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా దీని వినియోగ సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక ప్రాజెక్టుగా కాకుండా పంట అవశేషాల నిర్వహణ, భూసార పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణను అనుసంధానించే సమగ్ర చర్యగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత కంపెనీల ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, అంకిత శర్మ, రవిచంద్ర, నాబార్డ్ ఏజీఎం కార్తికేయ, ఎల్డియం అయ్యప్ప రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లులో ఘనంగా శ్రీ యాగంటయ్య స్వామి 321వ ఆరాధనోత్సవం

**☛వైభవంగా పూజలు నిర్వహించిన భక్తులు**

**☛హాజరైన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  మండల పరిధిలోని ఎన్. కొంతలపాడు గ్రామంలో వెలసిన శ్రీ విశ్వబ్రాహ్మణ అంబాసహిత యాగంటయ్య స్వాముల వారి మఠంలో బుధవారం స్వామి వారి 321వ ఆరాధన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది.

ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ, 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు రాఘవేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మహిమాన్వితుడు శ్రీ యాగంటయ్య స్వామి

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కొడితికుంట కిష్టాపురం గ్రామంలో పుణ్యదంపతులైన కబ్జారపు శాంతమ్మ, గురులింగయ్య ఆచారిలకు జన్మించిన యాగంటయ్య స్వామి బాల్యం నుంచే భక్తి, జ్ఞాన వైరాగ్యాలతో ప్రజలను సన్మార్గంలో నడిపించారని కొనియాడారు. శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి తరహాలోనే దేశ సంచారం చేస్తూ సమాజ చైతన్యానికి కృషి



చేశారని, అనేక మహిమలు చూపిన మహనీయుడని పేర్కొన్నారు. స్వామి వారు స్వయంగా తన విగ్రహాన్ని తానే మలచుకుని, ఎన్. కొంతలపాడు గ్రామ పొలిమేరల్లో మూడు నదుల సంగమ సమీపాన జీవసమాధి పొందారని తెలిపారు.



స్వామి వారి వంశీకుల పరంపరలో భాగంగా కొడితికుంట వంశస్థులు నాగప్పచారి మొదలుకొని ప్రస్తుత వంశీకులు జలంధర్ ఆచారి వరకు ప్రతి ఏటా భాద్రపద శుద్ధ ద్వాదశి పర్వదినాన భక్తుల సహకారంతో ఆరాధన మహోత్సవాలను సంప్రదాయబద్ధంగా కొనసాగిస్తున్నారని తెలిపారు.

ఈ మహోత్సవంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మైనార్టీల స్మశానం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గ్రహణం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 24: బండి ఆత్మకూరులో మైనార్టీలకు చెందిన స్మశానానికి సంబంధించి న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గ్రహణం పట్టుకుంది. రెండు దశాబ్దాల కాలం నుండి స్మశానానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో మైనార్టీ సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్మశానానికి కాంపౌండ్ వాల్ నిర్మించాలని మైనార్టీ సోదరులు చేస్తున్న విజ్ఞప్తులు గాలిలో కలిసిపోతున్నాయి. ఎన్నోమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ఈ విషయంలో మైనార్టీ ప్రజా ప్రతినిధులు చొరవచూప కపోవడం విచారించదగ్గ విషయం. ఏ





పార్టీలు అధికారంలో ఉన్న ఆ పార్టీ నాయకులకు ఈ ఎండకా గొడుగు పడుతూ మైనార్టీ నాయకులు కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారు. స్మశానానికి సంబంధించిన కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మశానానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గాను నిధులు మంజూరయ్యాయి. ఈ విషయంలో మైనార్టీ నాయకులు ఎవరూ చొరవ చూపకపోవడంతో ఆ నిధులు కాస్త వెలుగోడు మండలానికి మల్లి పోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పైబడుతున్నప్పటికీ కాంపౌండ్ వాల్ నిర్మాణంలో మాత్రం వారు కూడా దృష్టి సారించలేదు. ఉన్న స్మశానం కాస్త పాడిపడిపోవడంతో మైనార్టీ యువకులు కొందరు ఈ విషయంలో చొరవ చూపారు. ఆరు నెలల క్రితం గ్రామంలో మైనార్టీ కుటుంబాల నుండి విరాళాలు వసూలు చేసి, స్మశాన స్థలాన్ని చదును చేసే కార్యక్రమానికి పూనుకున్నారు. స్మశానానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పందులకు ఆవాసంగా మారింది. ప్రహరీ గోడ లేని కారణంగా పందులు గుంపులు గుంపులుగా చేరి స్మశానంలో స్వైర విహారం చేస్తున్నాయి. ఎవరైనా వ్యక్తులు చనిపోయినప్పుడు అంత్యక్రియలు చేసే సమయంలో మైనార్టీ సోదరులు ఇబ్బందులు పడుతున్నారు. స్మశానం చుట్టూ ముళ్ళ పదవులు చెత్తాచెదారం పేరుకొనిపోయి దుర్గంధ భరితంగా మారింది. పందులు నిత్యం సంచరిస్తూ , స్మశానంలోనే మలవిసర్జన చేస్తూ ఉండటంతో స్మశాన స్థలం దుర్ఘంద భరితంగా మారింది. సమాధులను సైతం పందులు ధ్వంసం చేస్తూ ఉండటం వల్ల, పవిత్రంగా ఉండాల్సిన సమాధులు శిథిలమైపోతున్నాయి. స్మశానంలో నిత్యం పందులు తిరగడం లాంటి దృశ్యాలు మైనార్టీల సంస్కారానికి మచ్చగా మారుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ విషయంలో చొరవ చూపి మైనార్టీల స్మశానానికి కాంపౌండ్ నిర్మాణానికి గాను అవసరమైన నిధులను మంజూరు చేయించి స్మశానం పవిత్రతను కాపాడాలని మైనార్టీ సోదరులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్మశానంలో తిరుగుతున్న పందులను వెంటనే ఈ ప్రాంతం నుండి తరలించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.


# పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య భద్రతే"బిన్ - బ్యాగ్"



దొర్నిపాడు సెప్టెంబర్ 23పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలం బురారెడ్డి పల్లెగ్రామ పంచాయతీ పరిధిలో, ఇందిరానగరమునందు ఎంపీడీవోసావిత్రి,డిప్యూటీఎంపీడీఓచంద్రమౌళిగ్రామపంచాయతీ అభివృద్ధిఅధికారిమధుఆధ్వర్యంలో బుధవారం"బిన్- బ్యాగ్" పద్ధతిపై ఇంటింటికి వెళ్లిప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించినట్లు ఎంపీడీవోతెలిపారుఈసందర్భంగఆమెమాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి ఇల్లు ఒక బాధ్యతాయుతమైన యూనిట్గా మారి చెత్తను ఇళ్ల వద్దనేవేరుచేయాలనిప్రజలకుపిలుపునిచ్చారు ఈవిధానంపై పంచాయతీ కార్యదర్శి మధుమాట్లాడుతూ వంటగదిలోనితడిచెత్తకూరగాయలవ్యర్థాలు,మిగిలిపోయినఆహారపదార్థాలకోసంప్రత్యేకంగా'డబ్బాను ఉపయోగించాలి.అదేవిధంగా ప్లాస్టిక్,కాగితాలు,పాత వస్తువులు మొదలైన పొడి చెత్త సేకరించడానికి ప్రత్యేకంగాసంచి కేటాయించుకోవాలనిగ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. రోడ్లపై చెత్త వేయకుండాగ్రామాన్నిపరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారుల బృందం స్పష్టంచేసింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు,సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# ధర్నా చేశామని రైతులకు ఆలస్యంగా నీళ్లు

## మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 23: ఎండిపోతున్న పంటలకు నీళ్లు ఇవ్వాలని ఉద్దేశంతో రైతులతో కలిసి తాను ధర్నా చేశానన్న అక్కసుతో ఆరు రోజుల వరకు రైతులకు నీళ్లు ఇవ్వలేదని శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆరోపించారు. ఎంపీటీసీలు, జడ్పిటిసి, మండల పరిషత్ అధ్యక్షుడి పదవి కాలం పూర్తయిన సందర్భంగా బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ ఆవరణంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, కేసీ కాలువ తెలుగు గంగ కాలువలకు నీరు ఇవ్వడం వల్ల రైతులు వేసుకున్న పంటలు పచ్చగా ఉండడం చూసి తాను సంబరపడుతున్నానని అన్నారు. భగవంతుని దయవల్ల అధికంగా వర్షాలు కురిసి శ్రీశైలం జలాశయానికి నీళ్లు వస్తే రైతులు పంటలు వేసుకునే స్థితిలో ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రజలు తమ సమస్యలను గురించి ఎమ్మెల్యేను అడగలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. తాను రైతు బిడ్డనని, రైతు సమస్యల కోసం ఎందాకనైనా పోరాటాలు చేస్తానని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు దిగ్విజయంగా పదవులు చేపట్టి పదవీ విరమణ చేసిన వారందరికీ శిల్ప అభినందనలు తెలియజేశారు. తాను ఇచ్చిన పదవులకు ఎంపీటీసీలు ఎంపీపీ వన్నె తెచ్చే విధంగా పనిచేశారని అన్నారు. రాజకీయాల్లో నిజాయితీ అనేది ఉండాలని, శిల్ప కుటుంబాన్ని ప్రజలు ఎన్నోసార్లు ఆదరించి బండి ఆత్మకూరు మహానంది మండలాల్లో వేల మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో విజయాలు సాధించామని, మనలో మనం ఐకమత్యంగా లేకపోవడం వల్ల బండి ఆత్మకూరు మండలంలో నాలుగు మహానందిలో ఒకటి వెలుగోడు మండలంలో రెండు సర్పంచి స్థానాలను కోల్పోవడం జరిగిందని అన్నారు. రాబోవు రోజులలో తనను వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వద్ద కూర్చోబెట్టే విధంగా కార్యకర్తలందరూ పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు జే రెడ్డి చిన్న సంజీవరెడ్డిని, ఎంపీటీసీ సభ్యులను శిల్పా చక్రపాణి రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి సన్మానించి సత్కరించారు.

**-పాదాభివందనం అంటూ ఎంపీపీ ప్రసంగం**

అనంతరం జరిగిన సభలో మండల పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కార్యకర్తలకు పాదాభివందనాలు అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. తాను పనిచేసిన ఐదేళ్ల కాలంలో వివాద రహితుడిగా పనిచేశానని, అధికారులందరూ తనకు సంపూర్తిగా సహకరించడం జరిగిందని అన్నారు. తన పట్ల నమ్మకం ఉంచి నాకు ఎంపీపీ పదవి ఇచ్చిన శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా 10వ ఆర్థిక సంఘం నిధులను 2021 నుండి 2026 వరకు ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా, అన్ని గ్రామాలకు నిధులను ఖర్చు చేయడం జరిగిందని సంజీవరెడ్డి పేర్కొన్నారు.రాబోవు రోజులలో వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఇందుకు ప్రజలు కార్యకర్తలు అందరూ తనకు సంపూర్తిగా మద్దతు తెలిపాలని దే రెడ్డి విజ్ఞప్తి చేశారు. తన పదవీకాలంలో తనకు పూర్తిగా సహకరించి ముందుకు నడిపించిన పాత్రికేయులు అందరికీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ శశికలారెడ్డి, వైయస్సార్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ తో పాటు అన్ని గ్రామాలకు చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం

బనగానపల్లె, సెప్టెంబర్ 23, పల్లెవెలుగు పట్టణం లోని ఓన్ వే డాన్స్ స్టూడియో లో ఉత్తమ



విద్యార్థులను డాన్స్ మాస్టర్ ఏకే అనిల్ సన్మానించారు. బుధవారం వన్ వీక్ డాన్సర్ స్టూడియోలో 8 సంవత్సరాలుగా క్రమశిక్షణతో డాన్స్ నేర్చుకుంటూ స్టూడియోకు సేవలందిస్తున్న జగన్, జగదీశ్, 7 ఏళ్లుగా శ్రమతో ప్రతిభ కనబరుస్తున్న హరిత లను డాన్స్ మాస్టర్ ఏకే అనిల్ సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అనిల్ మాస్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనిల్ మాస్టర్ మాట్లాడుతూ నేను నాతోపాటు నా స్టూడెంట్స్ ఈ స్థాయిలో ఎదిగారంటే బనగానపల్లె ప్రజల మద్దతు, ప్రతి ఒక్కరి సహకారంతో మేము విజయవంతంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మండల స్థాయిలో మొదలైన మా ప్రయాణం నేడు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో గుర్తింపు వచ్చిందంటే కేవలం బనగానపల్లె ప్రజల ఆశీస్సులు అభిమానం ఆప్యాయత వల్లే సాధ్యమైందన్నారు. నేను మొదలుపెట్టిన ఈ ప్రయాణం నాతోనే ఆగకూడదు అనే ఉద్దేశంతో ఒన్ వే డ్యాన్స్ స్టూడియో ఏర్పాటు చేసి పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనే మా ఈవెంట్స్ చేశామని మీ అందరి ఆశీస్సులతో జాతీయస్థాయిలో ఈవెంట్స్ చేయగలిగే సత్తా మాలో ఉందని, త్వరలో జాతీయస్థాయిలో ఈవెంట్స్ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సుంకన్న, ఇంపాక్ట్ సుభాహన్ ,నాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తరహాలో వీఆర్ఏలందరికీ పే స్కేలు అమలు చేయాలి

బనగానపల్లె, సెప్టెంబర్ 23, పల్లెవెలుగు ఆంధ్రప్రదేశ్ లో వీఆర్ఏలకు తెలంగాణ తరహాలో



పేస్కేలు అమలు చేయాలని వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గౌస్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఎదురుగా వీఆర్ఏ నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వన్టైం సెటిల్మెంట్ ద్వారా వీఆర్ఏలుగా నియమించాలని డిమాండ్ చేశారు.అర్హత కలిగిన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో వయస్సుతో నిమిత్తం లేకుండా అర్హులైన కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం ఉపాధ్యక్షులు బాలుడు, నాయకులు తలారి సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, శీను, షరీఫ్, కుమ్మరి హరిబాబు, నాయుడు, వెంకటేశ్వర్లు తదితర వీఆర్ఏ పాల్గొన్నారు.

# కూటమి ఓటమే మన లక్ష్యంగా పని చేద్దాం. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణం నడిగడ్డలోని కేకే ఫంక్షన్ నందు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని1వార్డు నుండి 13 వార్డులలో వున్నా పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను సమన్వయంతో ఎదుర్కొనేందుకు నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు.

పార్టీ బలోపేతం, ప్రజలతో నిరంతర సంబంధాలు, స్థానిక సమస్యలపై అవగాహనతో ముందుకు సాగాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి విజయానికి కృషి చేయాలని శిల్పా రవి రెడ్డి కోరారు. రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ దేశం సుధాకర్ రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్లు మునయ్య,సాదిక్ బాషా,సమద్,అరిఫ్ నాయక్,గౌస్,చాంద్ బీ,కలం భాషా,తమీమ్,దండె సుధాకర్, జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ సెక్రటరీ శివ నాగిరెడ్డి, గోపాల్ రెడ్డి,నేరవాటి రవికుమార్, గన్ని కరీం, దండే శ్రీను, కాల్వ నాగరాజు మరియు వార్డు వైసిపి నాయకులు ఇంచార్జిలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఆదోని తహసీల్దార్ కార్యాలయంలో జేసీ ఆకస్మిక తనిఖీ.

-మ్యుటేషన్ దరఖాస్తులు, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ నూరూల్



ఖమర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మ్యుటేషన్ దరఖాస్తుల ఆమోదం, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన పత్రాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా, ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జేసీ నూరూల్ ఖమర్ సూచించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, తహసీల్దార్ వేణుగోపాల్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీ తో పశుగ్రాస విత్తనాలు పంపిణీ..



డా. మనోరంజన్ ప్రతాప్.

రుద్రవరం. పల్లె వెలుగు : ప్రభుత్వం సబ్సిడీ తో పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేస్తుందని పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. స్థానిక పశు వైద్యశాలకు బుధవారం 19 (50 ఖస్త్ర ) పశుగ్రాస జొన్న విత్తనాల బస్తాలు వచ్చాయి. ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాబావ పరిస్థితుల కారణంగా ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు అలాగే పశుగ్రాస కొరత నివారించేందుకు పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. పశుసంవర్ధక శాఖ 75% రాయితీ కింద 5 కేజీల ప్యాకెట్ 115 రూపాయలకు పాడి రైతులకు పశుగ్రాస జొన్న విత్తనాలను అందిస్తుందని, ఈ వశుగ్రాస జొన్న విత్తనాలతో 6 నెలల కాలం పాటు పశువులకు పశుగ్రాసం అందుతుందని ఏడిఏ తెలిపారు. ఆయనతోపాటు ఆలమూరు పశువైద్యాధికారి నాగ ప్రసన్న, సిబ్బంది, గోపాలమిత్రులు ఉన్నారు.

# రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి.

రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రిసర్వేను



పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దార్ నాగ వీణ వీఆర్వోలకు సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ నాగవీణ రెవెన్యూ పరమైన అంశాలపై వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరిధిలో ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూములలో రైతుల నుండి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామన్నారు. గ్రామాలలో ఇంటి స్థలాల పంపిణీ కొరకు సేకరించిన స్థలాల వివరాలు అందజేయాలని వీఆర్వోలకు సూచించామన్నారు. ఇంకా పలు రెవెన్యూ అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందని, గ్రామాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామని తహశీల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖరయ్య, ఆర్ఐ ఆదిశేషయ్య, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వి అర్ ఏ ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 పల్లె వెలుగు



గ్రామ రెవెన్యూ సహాయకుల డిమాండ్ల సాధనకు అలుపెరగని పోరాటం తప్పదని అందుకు నిరంతరం కృషి చేస్తామని మండల యూనియన్ నాయకులు పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు, నిరసనలు మరియు సమ్మెలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరాహార దీక్ష చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు మాట్లాడుతూ. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ల సాధన కోసం ఆందోళన నిర్వహించి నినాదాలు చేశారు. ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టిన కారణంగా ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల యూనియన్ నాయకులు దస్తగిరి ,షేక్షావలి చంద్రశేఖర్ ,మల్లికార్జున సి కాసిం, బి విజయకుమార్, తిరుపాల్, పుల్లమ్మ అంజనమ్మ, వెంకటేశ్వరమ్మ శాంతమ్మ, ఎలిశమ్మ, సత్యవతి ,మరియమ్మ, తదితర వీఆర్ఏ లతోపాటు సుమారు 30 మందికి పైగా నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

# కర్నూలులో వైభవంగా ముగిసిన వినాయక నిమజ్జనం

**● హంద్రీనీవాలో 1,050 విగ్రహాల నిమజ్జనం ● కర్నూలు వినాయక ఘాట్‌లో 1,000కు పైగా విగ్రహాలు ● ఉలిందకొండలో 96 విగ్రహాల నిమజ్జనం ● భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో వినాయక నిమజ్జన వేడుకలు వైభవంగా, ప్రశాంతంగా ముగిశాయి. నగరంలోని వినాయక ఘాట్‌తో పాటు కర్నూలు నగర శివారులోని నన్నూరు టోల్‌ప్లాజా వద్ద హంద్రీనీవా, ఉలిందకొండ వద్ద కూడా పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులతో ఆయా ప్రాంతాలు సందడిగా మారాయి.

కర్నూలు జిల్లాలో నీటి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వినాయక నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మంత్రి టీజీ భరత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. హంద్రీనీవాలో నీటి లభ్యతను పరిశీలించి అక్కడ కూడా నిమజ్జనం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ముందస్తు ప్రణాళికతో నిమజ్జన ఏర్పాట్లు చేపట్టారు.

**అర్ధరాత్రి తర్వాత పెరిగిన భక్తుల రద్దీ**

అర్ధరాత్రి దాటిన తర్వాత హంద్రీనీవా వద్ద వినాయక విగ్రహాల రాక మరింత పెరిగింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ గణనాథులను ఊరేగింపుగా తీసుకొచ్చిన భక్తులు హంద్రీనీవాలో నిమజ్జనం చేసేందుకు ఆసక్తి చూపారు. దీంతో నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలో సందడి నెలకొంది. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు పెద్ద సంఖ్యలో నిమజ్జన కార్యక్రమానికి తరలివచ్చారు. భారీ విగ్రహాలతో వాహనాలు వరుసగా రావడంతో హైవేపై వినాయక విగ్రహాలు బారులు తీరాయి.









అధికారులు, పోలీసులు సమన్వయంతో ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

**మూడు ప్రాంతాల్లో భారీగా నిమజ్జనం**

నన్నూరు టోల్‌ప్లాజా వద్ద హంద్రీనీవాలో 1,050 వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. కర్నూలు నగరంలోని వినాయక ఘాట్ వద్ద కేసీ కెనాల్‌లో 1,000 వరకు విగ్రహాలు నిమజ్జనం చేశారు. అలాగే ఉలిందకొండ వద్ద 96 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. హంద్రీనీవాలో బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. అర్ధరాత్రి తర్వాత విగ్రహాల రాక పెరిగింది. భారీ సంఖ్యలో విగ్రహాలు తరలివచ్చినప్పటికీ ముందస్తు ఏర్పాట్ల కారణంగా నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగింది.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారు.

నీటి కొరత ఉన్న పరిస్థితుల్లోనూ ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయడం ద్వారా భక్తులకు సౌకర్యం కల్పించారు. హంద్రీనీవా, కేసీ కెనాల్, ఉలిందకొండ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిమజ్జన సదుపాయాలను భక్తులు వినియోగించుకున్నారు. మొత్తంగా కర్నూలు నగరంలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. అధికారులు, పోలీసులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.

# ఔషధాల సురక్షిత వినియోగంపై అవగాహన అవసరం..

పాణ్యం సెప్టెంబర్ 23 పల్లె వెలుగు : ఔషధాల వినియోగంలో అప్రమత్తతతో పాటు, మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను గుర్తించి నివేదించడం ద్వారా రోగుల భద్రతను మరింత మెరుగుపరచవచ్చని శాంతిరామ్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవి బాబు అన్నారు.జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం ఆధ్వర్యంలో శాంతిరామ్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్‌లోని డ్రగ్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో పోస్టర్ ప్రదర్శన, ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫార్మాకోవిజిలెన్స్, ఔషధాల దుష్ప్రభావాల నివేదికలు, మందుల సురక్షిత వినియోగం, రోగుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై రూపొందించిన పోస్టర్లను ప్రదర్శించారు. వైద్యులు, అధ్యాపకులు పోస్టర్లను పరిశీలించి విద్యార్థుల సృజనాత్మకతతో పాటు ఔషధ భద్రతపై వారు ప్రదర్శించిన అవగాహనను అభినందించారు.కార్యక్రమంలో పాథాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జానకి, ఫార్మకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ నరసింహారావు,




ఫార్మకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ విజయ చంద్రరెడ్డి, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ఈ. యుగంధర్, శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మధుసూదన చెట్టి తదితరులు పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఔషధాల వల్ల కలిగే దుష్ప్రభావాలను నిర్లక్ష్యం చేయకుండా గుర్తించి సంబంధిత అధికారులకు నివేదించడం ద్వారా మందుల సురక్షిత వినియోగానికి మరింత దోహదపడవచ్చని అధ్యాపకులు పేర్కొన్నారు.విద్యార్థుల్లో ఔషధ భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజంలో సురక్షితమైన మందుల వినియోగంపై చైతన్యం తీసుకురావడమే ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# రూ. 1.11 కోట్ల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి ప్రస్థానం..

# నివేదిక వెల్లడించిన వీుజ రాయపాటి రవికుమార్!

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 23: పోరుమామిళ్ల మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియనున్న సందర్భంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , నియోజకవర్గ యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి , పోరుమామిళ్ల ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, ఎంపీటీసీలు రాజశేఖర్ తదితర ప్రజాప్రతినిధులను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , దేవసాని ఆదిత్య రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు.

పోరుమామిళ్ల మండల పరిధిలోని సంచర్ల, అక్కలరెడ్డిపల్లె పంచాయతీల్లో తమ పదవీకాలంలో చేపట్టిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఎంపీటీసీ రాయపాటి రవికుమార్ వివరంగా వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సాధారణ నిధులు మరియు ఎంపీ, ఎమ్మెల్యే ల్యాడ్స్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామని ఆయన పేర్కొన్నారు.

?చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనుల వివరాలు: ?తాగునీటి సౌకర్యాలు: ?జిల్లా పరిషత్ సాధారణ నిధులతో రామేశ్వరం ఎస్సీ కాలనీలో నూతన బోర్, మోటార్ మరియు పైప్‌లైన్ నిర్మాణం. ?మండల పరిషత్ సాధారణ నిధులతో నాగలకుంట్ల బీసీ కాలనీలో కొత్త బోర్, మోటార్, పైప్‌లైన్ పనులు. ?అక్కలరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో రూ. 1 లక్షతో పైప్‌లైన్ మరియు ఇంటింటికీ కుళాయిల సౌకర్యం. ?అక్కలరెడ్డిపల్లె ఎస్టీ కాలనీలో రూ. 50 వేల మండల పరిషత్ నిధులతో వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ ఏర్పాటు.?డ్రైనేజీలు �డ బ్రిడ్జిల నిర్మాణం: ?డిఎంఎఫ్ ( డి ఎం ఎఫ్ ) టెండర్ వర్క్ నిధులు రూ. 35 లక్షలతో అక్కలరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు మరియు బ్రిడ్జిల నిర్మాణం.

?రూ. 4 లక్షల మండల పరిషత్ నిధులతో నాగలకుంట్ల నుండి ఎస్సీ కాలనీ వరకు సీసీ డ్రైనేజ్.?రూ. 4 లక్షలతో కృపానగర్ ఎస్సీ కాలనీలో సీసీ డ్రైనేజ్ నిర్మాణం. ?అక్కలరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో రూ. 3 లక్షలతో ఆర్ఆర్ సీసీ డ్రైనేజ్ నిర్మాణం. ?రోడ్ల నిర్మాణం డ రహదారుల సుందరీకరణ: ?జిల్లా పరిషత్ సాధారణ నిధులు, ఎంపీ అవినాష్ రెడ్డి ఎంపీ ల్యాడ్స్ మరియు ఉపాధి హామీ ( ఎన్ ఆర్ ఇ జి ఎస్ ) నిధులు సుమారు రూ. 30 లక్షలతో కృపానగర్ ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం. ?గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే నిధులు రూ. 16 లక్షలతో అక్కలరెడ్డిపల్లె ఓసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం. ?మండల పరిషత్ మరియు (డి ఎం ఎఫ్ ) నిధులు రూ. 11 లక్షలతో వాసుదేవాపురం ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు. ?మండల పరిషత్ నిధులు రూ. 4 లక్షలతో జిల్లెళ్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం. ?కృపానగర్ నుండి అక్కలరెడ్డిపల్లె మెయిన్ రోడ్డు వరకు, వెంకటాపురం చెరువు కట్టపై రహదారికి అడ్డంగా ఉన్న కంపచెట్లను మండల పరిషత్ నిధులతో తొలగింపు. ?అంగన్‌వాడీ భవనం: ?జిల్లెళ్లలో రూ. 3 లక్షల మండల పరిషత్ నిధులతో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగింది.?గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి, ప్రణాళికాబద్ధంగా సుమారు రూ. 1.11 కోట్ల నిధులను సద్వినియోగం చేస్తూ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేశానని ఎం పీ టీ సీ రాయపాటి రవికుమార్ తెలిపారు.



# ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా

# ఉచిత వైద్య శిబిరం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

**ప్రతి ఒక్కరు ఒత్తిడిని జయించి విశ్రాంతి , సమయానికి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలి : జిల్లా ఆయుష్ అధికారి యశోద.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆయుర్వేదం మన సంప్రదాయ వైద్య విజ్ఞానంలో ముఖ్యమైన భాగశీ అని సాంప్రదాయ ఆయుర్వేద వైద్య విధానాలపై ప్రతి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు.

ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యుల సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోనే పి జి ఆర్ ఎస్ హాలు నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం బుధవారం జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హెచ్ డి, బోన్ డెన్సిటీ వంటి తదితర టెస్టులు చేయించుకున్న అనంతరం వైద్యులు జిల్లా కలెక్టర్ కు మందులు అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయుర్వేదం, ఆయుష్ వైద్య విధానాల ప్రాధాన్యతను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లైఫ్ సైన్స్ విద్యార్థిగా డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న సమయంలో బోటనీ, మెడిసిన్ తదితర సబ్జెక్టుల ద్వారా ఆయుర్వేదం, నేచురోపతి, హోమియోపతి, యునాని, సిద్ధ వంటి వివిధ వైద్య విధానాల గురించి తెలుసుకున్నానని తెలిపారు. ఆయుర్వేదం మన సంప్రదాయ వైద్య విజ్ఞానంలో ముఖ్యమైన భాగమని తెలిపారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఉద్యోగులు ఎక్కువ సమయం కార్యాలయాల్లో కూర్చుని పనిచేయడం, సుదీర్ఘ గంటల పాటు పనిచేయడం, వేళకు ఆహారం తీసుకోకపోవడం, రాత్రి వేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండటం వంటి అలవాట్ల వల్ల నడుము నొప్పి, డిస్క్ సంబంధిత సమస్యలు, జుట్టు రాలడం, గొంతు సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు.

తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, నడుము మరియు డిస్క్ సంబంధిత సమస్యల ఉపశమనానికి డాక్టర్ యశోధర సూచించిన కర్పూర తైలం ఉపయోగించడం ద్వారా ప్రయోజనం పొందినట్లు తెలిపారు. అలాగే నిద్రకు సంబంధించిన ఇబ్బందులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యల విషయంలో ఆయుర్వేద వైద్యుల సలహా మేరకు అశ్వగంధ చూర్ణం ఉపయోగించారని తెలిపారు. పసుపు, ఉసిరి వంటి సహజ పదార్థాలకు ఆయుర్వేదంలో ఉన్న ప్రాధాన్యతను జిల్లా కలెక్టర్ వివరించారు. గొంతు సంబంధిత సమస్యలకు సీతోఫలాది చూర్ణం వంటి ఆయుర్వేద ఔషధాలను వైద్యుల సలహాతో వినియోగించడం ద్వారా ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే స్వయంగా టాబ్లెట్లు తీసుకోవడం, అవసరం లేకపోయినా అధిక మొత్తంలో మందులు కొనుగోలు చేసి సగం ఉపయోగించి వృథా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యులను సంప్రదించి, అవసరమైన చికిత్స మేరకు మాత్రమే తీసుకోవాలని తెలిపారు. ఆయుర్వేదం సహా వివిధ వైద్య విధానాలను వైద్యుల సూచనల మేరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు కుటుంబ సమేతంగా ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యుల సలహాలు, అవసరమైన ఔషధాలను ఉచితంగా పొంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ధన్వంతరి యంత్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

జిల్లా ఆయుష్ అధికారి మాట్లాడుతూ..వయస్సు పెరుగుతున్న కొద్దీ జీవనశైలి, ఒత్తిడి, హార్మోన్లలో వచ్చే మార్పుల కారణంగా ఎముకల సాంద్రత తగ్గే అవకాశం ఉంటుందని, నడుము, మెడ, మోకాళ్ల నొప్పులు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. వయస్సునునియంత్రించలేక పోయినా, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

ప్రాచీన ఆయుర్వేదంలో ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఆహారంతో పాటు సామాజిక ప్రవర్తన, ఒత్తిడి లేని జీవనం, పెద్దల సలహాలను పాటించడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో అవసరమని అన్నారు.

ప్రతి పనిని ఇష్టపడి, సానుకూల దృక్పథంతో స్వీకరించినప్పుడు మానసిక ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఒత్తిడిని నియంత్రించుకోవడం, తగిన విశ్రాంతి తీసుకోవడం, సమయానికి ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు.

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి వచ్చే వారిలో నడుము,మెడ, మోకాళ్ల వంటి కీళ్ల నొప్పులు, మధుమేహ సమస్యలతో వస్తున్నట్లు వైద్యుల పరిశీలనలో వెల్లడైందని తెలిపారు. ఆయుర్వేద వైద్య విధానంలో ఆరోగ్య పరిరక్షణకు, వ్యక్తి శారీరక పరిస్థితికి అనుగుణంగా చికిత్సా విధానాలను అనుసరిస్తారని వైద్యులు నొప్పులు లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు స్వయంగా మందులు వినియోగించకుండా అర్హత కలిగిన వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు చికిత్స పొందాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఆయుర్వేదంలో వినియోగించే ప్రత్యేక తైలాలు, ఇతర చికిత్సా విధానాలను వైద్యుల సలహాతో మాత్రమే ఉపయోగించుకోవాలని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నందు నాడీ పరీక్ష , బోన్ మినరల్ డెన్సిటీ , హెచ్ బి తదితర టెస్టులు చేయించుకున్న వారిని వైద్యుల సలహా మేరకు ప్రతి ఒక్కరికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆయుర్వేద, హోమియో వైద్యులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్మశాన వాటిక లేక చెంచు ప్రజల అవస్థలు..!



పాణ్యం సెప్టెంబర్ 23 పల్లె వెలుగు : మండల కేంద్రంలోని ఇందిరానగర్ చెంచు కాలనీలో శ్మశాన వాటికకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైందని,దీంతో కాలనీలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాణ్యం మాజీ జడ్పీటీసీ,ఐటీడీఏ రాష్ట్రస్థాయి మాజీ సభ్యురాలు నారాయణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీ ఏర్పడినప్పటి నుంచి చెంచు ప్రజల కోసం శ్మశాన స్థలం, వారి అవసరాల కోసం కొంత భూమి ఉన్నాయని ఆమె తెలిపారు. అయితే గతంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆ భూమి ఇతరుల పేర్లపై నమోదైందని ఆమె ఆరోపించారు.ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ, సమస్యను పరిశీలిస్తామని,చర్యలు తీసుకుంటామని హామీలు ఇవ్వడం మినహా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని పేర్కొన్నారు.శ్మశాన స్థలం అందుబాటులో లేకపోవడంతో ఇటీవల కాలనీలో మృతి చెందిన వారి మృతదేహాలను అడవి ప్రాంతాలకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని నారాయణమ్మ తెలిపారు.కొన్ని సందర్భాల్లో అటవీశాఖ అధికారులు కూడా అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలను అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు తాను ప్రయత్నిస్తున్నానని నారాయణమ్మ తెలిపారు.అదేవిధంగా కాలనీలో ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద ఇళ్లు మంజూరైనప్పటికీ, కొంతమంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సుమారు 15 మంది వరకు స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.అధికారులు వెంటనే కాలనీలోని భూములపై సమగ్రంగా పరిశీలన నిర్వహించి, శ్మశాన వాటికకు సంబంధించిన స్థలాన్ని గుర్తించి కేటాయించాలని ఆమె కోరారు. అలాగే కాలనీకి సంబంధించిన మిగులు ప్రభుత్వ భూమి ఏమైనా ఉంటే, స్థలాలు లేని అర్హులైన చెంచు కుటుంబాలకు కేటాయించి ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని అధికారులను ఆమె విజ్ఞప్తి చేశారు.చెంచు ప్రజల దీర్ఘకాలిక సమస్యకు అధికారులు తక్షణమే పరిష్కారం చూపి, శ్మశాన వాటికతో పాటు ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరించాలని నారాయణమ్మ కోరారు.

## స్వచ్ఛ సంపద కేంద్రాల ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేయాలి...



రుద్రవరం. పల్లె వెలుగు : గ్రామ పంచాయతీలలో ఉన్న స్వచ్ఛ సంపద కేంద్రాల ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేయాలని డిపిఓ ఫణి కుమార్ నాయక్ అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలో తొలిసారిగా హాజరైన డిపిఓ ఫణి కుమార్ నాయక్ ను అధికారులు పంచాయతీ కార్యదర్శులు పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డిపిఓ మండలంలోని ఆయా గ్రామాలలో సమస్యలు పంచాయతీల అభివృద్ధి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు, స్వర్ణ పథం, స్వర్ణ పంచాయతీ, ఇంటి పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, విద్యుత్ దీపాలతో పాటు పంచాయతీలకు సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రానున్న రోజుల్లో త్రాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున ప్రధానంగా త్రాగునీటిపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు డిపిఓ సూచించారు. మండలంలోని ఎన్ని గ్రామాలలో స్వచ్ఛ సంపద కేంద్రాలు నిర్మించారు, ఎన్ని గ్రామాలలో నిర్మాణాలు జరగలేదు అని డిపిఓ అధికారులను ఆరా తీశారు. నిర్మాణాలు లేని గ్రామాలలో త్వరగా నిర్మాణాలు చేపట్టాలని అందుకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పడంతో స్థల సమస్య కారణంగా నిర్మాణాలు జరగలేదని డిపిఓ కు అధికారులు వివరించగా వెంటనే స్థల సమస్య పరిష్కరించి నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే రుద్రవరం మేజర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల బకాయి వేతనాల గురించి విచారించారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు త్వరగా మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవోలు బాలాంజనేయులు, ప్రసాద్ రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తలూరు గ్రామంలో రోడ్డుపై వర్షపు నీరు.

**–ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు స్కూలు విద్యార్థులు.**



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని ముత్తలూరు గ్రామంలో రోడ్డుపై వర్షపు నీరు చేరడంతో గ్రామస్తులు స్కూలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ లోని ప్రధాన రహదారిలో దాదాపు 60 మీటర్ల పొడవున రోడ్డు దెబ్బతినడంతో వర్షపు నీరు నిల్వచేరి వాహనాలు వెళ్లే సమయంలో నడుచుకుంటూ వెళ్లే వారికి మురికి నీరు వారిపై పడి ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పాఠశాలకు వెళ్లె చిన్నారులు మురికి నీరులో నడుచుకుంటూ వెళ్లేందుకు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని కాలనీవాసులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సమయాలలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మురికి నీటిలో ప్రమాదవశాత్తు కిందపడి గాయాల బారిన పడుతున్నారని ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోజుల తరబడి మూరికి నీరు రోడ్డుపై నిలవడంతో దుర్గంధం వెదజల్లడమే కాకుండా అందులో దోమలు కూడా వృద్ధి చెంది కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డును నిర్మించాలని గ్రామస్తులు కాలనీవాసులు కోరుతున్నారు.

## దేవరాయపురం అంగన్వాడీలో పోషణ మాసం

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 9 జాతీయ పోషణ మాసంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని దేవరాయపురం 2 అంగనవాడి కేంద్రంలో బుధవారంనాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో తల్లుల సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ భాగస్వామ్యం మరియు జవాబు దారితనముపై తల్లులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా దస్తగిరమ్మ మాట్లాడుతూ పోషణ అంటే మన శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు ప్రోటీన్లు పిండి పదార్థాలు విటమిన్లు మినరల్స్ అన్ని కూడా సమపాలలో అందినప్పుడే పోషక ఆహారం మన శరీరానికి అందుతుంది లేకపోతే లోప పోషణ ఏర్పడి తద్వారా బలహీనమై వ్యాధులను ఎదుర్కొనే శక్తి తగ్గిపోతుంది తొందరగా రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా ప్రతిరోజు ఏదో ఆకలి తీరాలి అని కడుపు నిండాలని ఆహారం తినకుండా ప్రతిరోజు ఎన్ని రకాల పోషకాలు మన శరీరానికి అందుతున్నాయా అని ఆలోచనతో మన ప్రతిరోజు తినే ఆహారం అలవాట్లలో మార్పులు చేసుకోవాలి అన్ని రకాల ఆకుకూరలు తినడం ద్వారా మంచి పోషకాలు శరీరానికి అందుతాయి గర్భవతిగా ఉన్నప్పటి నుంచే అన్ని రకాల ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు తినడం ద్వారా మంచి పోషణ లభించి తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు పుట్టబోయే బిడ్డ కూడా పోషణ లోపం లేకుండా జన్మిస్తారని వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎల్ వెంకట సుబ్బమ్మ శివమ్మ తల్లులు పాల్గొన్నారు

## 27న రాజమండ్రిలో మీసేవ నిర్వాహకుల సమావేశం

కాట్రేనికోన, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :- ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల మీసేవ నిర్వాహకుల ప్రాంతీయ సదస్సు ఈనెల 27వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకులు ఐ.వి. నారాయణ, బి. రాజ వర్ధన రావులు తెలిపారు. కాట్రేనికోనలో బుధవారం నిర్వహించిన మీసేవ నిర్వాహకుల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని సదస్సుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 27న ఉదయం 11 గంటలకు రాజమహేంద్రవరంలోని క్వారీ మార్కెట్ వద్ద ఉన్న జి.ఎన్.ఆర్. మినీ ఫంక్షన్ హాల్లో ఈ ప్రాంతీయ సదస్సు జరగనుందని నాయకులు పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల మీసేవ నిర్వాహకుల సంఘం (ఎంఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా ఎలా అందించాలనే దానిపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించనున్నారు. అలాగే మీసేవ కేంద్రాల భవిష్యత్తు, నిర్వాహకులు ప్రస్తుత పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, యూనియన్‌ను బలోపేతం చేయడం తదితర కీలక అంశాలపై ఈ ప్రాంతీయ సమావేశంలో కూలంకషంగా చర్చలు జరుపుతామని నాయకులు వివరించారు. నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం, మీసేవ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు వారు స్పష్టం చేశారు. ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని మీసేవ నిర్వాహకులు ప్రతి ఒక్కరూ ఈ ప్రాంతీయ సదస్సుకు విధిగా అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఐ.వి. నారాయణ, బి. రాజ వర్ధన రావులు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు

## రోడ్డు ఆక్రమిస్తే సహించేది లేదు

సూళ్ళూరుపేట, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :- తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పట్టణ ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యను అదుపు చేసేందుకు పోలీసు యంత్రాంగం కఠిన చర్యలకు



ఉపక్రమించింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, నాయుడుపేట డీఎస్పీ జి. చెంచుబాబు మార్గదర్శకత్వంలో, సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ పర్యవేక్షణలో పట్టణ ఎస్సై జి. అజయ్ కుమార్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. సూళ్ళూరుపేటలోని మెయిన్ జీఎన్టీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల యజమానులు, వ్యాపారులు పరిధి దాటి రోడ్లను ఆక్రమించడంతో పాటు, వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండటంతో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఇటీవలి కాలంలో పరిశ్రమల పెరుగుదలతో వాహనాల రద్దీ తీవ్రమైంది. దీనికితోడు ప్రైవేటు బస్సులు, భారీ వాహనాలను రోడ్లపైనే నిలుపుతుండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన ఎస్సై అజయ్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి జీఎన్టీ రోడ్డులోని వర్తకులు, దుకాణదారులకు కఠిన హెచ్చరికలతో కూడిన నోటీసులు పంపిణీ చేశారు. రోడ్డుపై సామగ్రి ఉంచి ఆక్రమణలకు పాల్పడినా, అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేసినా ఉపేక్షించేది లేదని ఎస్సై అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవడానికి వ్యాపారులకు రెండు రోజుల గడువు ఇస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ గడువు ముగిసిన తర్వాత కూడా నిబంధనలు అతిక్రమిస్తే, పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగించి, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు. ప్రైవేటు బస్సు యజమానులు తమ వాహనాలను రోడ్లపై కాకుండా నిర్ణీత ప్రదేశాల్లోనే నిలపాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

### జనగణన - 2027 ఫేస్ -1 హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నూరు శాతం పూర్తి

అమలాపురం, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జనగణన - 2027 ఫేస్ -1 హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నూరు శాతం పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ



అధికారి వి సుబ్బారావు తెలియజేశారు. బుధవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుండి ఆంధ్రప్రదేశ్ జనగణన డైరెక్టర్ జె. నివాస్ ఐఏఎస్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లతో జనగణన -2027 నిర్వహణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా రెవిన్యూ అధికారి వి. సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో జనగణన 2011 సెన్సస్ డేటాతో డిస్టిక్ హ్యాండ్ బుక్ డేటాను పోల్చి గుర్తించిన వ్యత్యాసాలను సెప్టెంబర్ 19న సబ్‌డిస్ట్రిక్ట్ పీసీఓలకు పంపించారని, తరువాత జిల్లాలో ఛార్జ్ అధికారులు ప్రతిరోజూ 3 నుండి 4 మంది విలేజ్ ఆఫీసర్లను సంప్రదిస్తూ క్షేత్రస్థాయి నాణ్యతా తనిఖీలు చేపట్టాలి. ఈ డేటా సవరణల ప్రక్రియలో అవసరమైన సహకారం కోసం టెక్నికల్ అసిస్టెంట్లను ఉపయోగించుకోవాలని సూచించారు. గుర్తించిన వ్యత్యాసాలను పరిశీలించి అక్టోబర్ 2, 2026 లోగా సవరణలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత సవరించిన డేటాను పరిశీలించి ఛార్జ్ అధికారులు అక్టోబర్ 5, 2026 లోగా తుది ఆమోదం తెలపాలి. మొత్తం జనగణన--2027 ప్రక్రియలో డేటా నాణ్యత మరియు ఖచ్చితత్వానికే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సెన్సస్ జిల్లా ఇన్చార్జ్ తరుణ్ డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్ జనగణన అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రూ.3.20 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ర్యాలి, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :-పల్లెల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామాలను ప్రగతి బాట



పట్టిస్తున్నామని ఆయన అన్నారు. బుధవారం ర్యాలి గ్రామంలో సుమారు రూ.3.20 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాస్కి నిధులు రూ.1.25 కోట్లతో రెండు రహదారుల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఇందులో భాగంగా ర్యాలి బ్రిడ్జి నుంచి బుల్లెయ్య రేవు వరకు రూ.75 లక్షలతో ఒక రహదారి నిర్మాణానికి, అలాగే ర్యాలి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి మాధవరావుపేట మీదుగా తిరిగి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న మరో రహదారికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జలజీవన్ మిషన్ నిధులు రూ.45.50 లక్షలతో తలపెట్టిన మైక్రో ఫిల్టర్ సంపు నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. వీటితో పాటు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1.50 కోట్లతో గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు రహదారులను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ర్యాలి గ్రామంలో ఒకేసారి రూ.3.25 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పల్లెల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండ.

**-33 మంది లబ్ధిదారులకు రూ.17.10 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ.**

ఆదోని (పల్లె వెలుగు): అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నారు. ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఆదోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.17,10,294 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఉమాపతి నాయుడు తెలిపారు. ఇప్పటివరకు ఆదోని నియోజకవర్గంలో 1,064 మంది లబ్ధిదారులకు సుమారు రూ.3 కోట్ల మేర సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో ఏ కుటుంబానికైనా అనారోగ్య సమస్య తలెత్తి ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం సహాయనిధి ద్వారా తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, అలాగే తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా కృషి చేసిన మీనాక్షి నాయుడికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో నాయకులు జిందే శంకర్, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, శ్రీనివాస్ ఆచారి, బాలాజీ, ఐసీ రామకృష్ణ, సదుల్లా, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి.

**● ఈ నెల 30న కలెక్టరేట్ల ఎదుట ధర్నా.. అక్టోబర్ 6న విజయవాడలో రాష్ట్రస్థాయి ఆందోళన. ● ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఎస్టీయూ.**

ఆదోని (పల్లె వెలుగు): విద్యాశాఖలో సమగ్ర శిక్ష పరిధిలో గత 14 ఏళ్లుగా పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్ ఫెడరేషన్ (పీటీఐఎఫ్), రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ముఖ్య నాయకుల సమావేశం ఆదోనిలో నిర్వహించారు.

పీటీఐఎఫ్ డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి. సుంకన్న, పీటీఐఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కీర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు 14 ఏళ్లుగా విద్యాశాఖలో సేవలందిస్తున్నప్పటికీ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 30న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ల ఎదుట నిర్వహించే ధర్నాకు, అలాగే అక్టోబర్ 6న విజయవాడలోని ఎస్‌పీడీ కార్యాలయం ఎదుట



నిర్వహించే రాష్ట్రస్థాయి ధర్నాకు ఎస్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారికి ఎస్టీయూ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. ప్రధాన డిమాండ్లు

1. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలి.
2. పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లకు హెచ్ఆర్ పాలసీ అమలు చేసి, అప్పటివరకు ఎస్‌జీటీ స్కేల్ ప్రకారం రూ.32,670 వేతనం చెల్లించాలి.
3. పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచి, తగిన పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలి.
4. హెల్త్ కార్డు, ఈపీఎఫ్, ఈఎస్ఐతో పాటు అర్హతకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల సౌకర్యాలు కల్పించాలి.
5. సాధారణ మరణ పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు, ప్రమాదవశాత్తు మరణ పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలి.
6. ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించడంతో పాటు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు పనిచేస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డీడీఓ అధికారాలు కల్పించాలి.

ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు సి. నాగరాజు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి. రమేష్ నాయుడు, పీటీఐఎఫ్ మండల కార్యదర్శి విజయ్ మోహన్, నాయకులు కె. బాలు, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో విజయవంతంగా ముగిసిన గణనాథుల నిమజ్జనం

**● సుమారు 30 గంటలపాటు ప్రశాంతంగా నిమజ్జనం ● పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా పూర్తి ● అన్ని శాఖల సమన్వయంతో సజావుగా నిర్వహణ ● పగలు, రాత్రి కమిషనర్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న గణనాథుల నిమజ్జన కార్యక్రమం ఈ ఏడాది కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విజయవంతంగా ముగిసింది. సుమారు 30 గంటలపాటు సాగిన నిమజ్జన కార్యక్రమానికి నగరపాలక సంస్థ పకడ్బందీగా చేసిన ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయంతో ప్రశాంతంగా పూర్తయ్యింది.

రాష్ట్ర మంత్రివర్యులు టి.జి. భరత్ ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన



సూచనలు అందిస్తూ శాఖల మధ్య సమన్వయం చేశారు. మరోవైపు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిమజ్జన ప్రాంతంలోనే ఉండి మొత్తం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎదురైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులను సమన్వయం చేశారు.నిమజ్జన సమయంలో కొన్ని విగ్రహాలను తీసుకొస్తున్న వాహనాలు పంక్చర్ కావడంతో వాటిని సురక్షితంగా హిటాచీల సహాయంతో తరలించి నిమజ్జనం చేయించడం, వర్షం కారణంగా దెబ్బతిన్న ఏర్పాట్లను వెంటనే పునరుద్ధరించడం వంటి పలు సవాళ్లను కమిషనర్ మరియు నగరపాలక యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అదేవిధంగా నిమజ్జనానికి అవసరమైన నీటి ప్రవాహాన్ని పెంచేందుకు జలవనరుల శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టారు.ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తూ నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు ఎంతో కృషి చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమొద్దు

**జీవో 77 రద్దు చేయాలి : ఏబీవీపీ డిమాండ్**



నాయుడుపేట, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :- విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నాయుడుపేట గాంధీ మందిరం వద్ద తీవ్ర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రాంత ఎస్ఎఫ్‌డీ కో-కన్వీనర్ తడుకు చందు పాల్గొని, అర్హులైన విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుల మంజూరులో జరుగుతున్న జాప్యం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పీజీ విద్యార్థుల పాలిట శాపంగా మారిన జీవో నంబర్ 77ను వెంటనే రద్దు చేసి, అర్హులైన విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని తడుకు చందు కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు యూనిఫాం, పుస్తకాలు, బ్రాండింగ్ పేర్లతో విద్యార్థులపై మోపుతున్న అదనపు ఆర్థిక భారాన్ని అరికట్టాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తిరుపతి జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా, షాపింగ్ కాంప్లెక్స్‌లలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలు, కళాశాలలను గుర్తించి వెంటనే మూసివేయడంతో పాటు ఆయా యాజమాన్యాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితులను మెరుగుపరిచి, మౌలిక వసతులతో కూడిన శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో పెద్దస్థాయిలో ఉద్యమాలు చేపడతామని తడుకు చందు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ బాగ్ కన్వీనర్ ఆరిఫ్, నగర కార్యదర్శి నవీన్ కుమార్, నగర కమిటీ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# మండల పరిషత్ సభ్యులకు ఘన సన్మానం

చాగల్లు, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :-పదవీకాలం ముగిసిన చాగల్లు మండల పరిషత్ సభ్యులకు స్థానికంగా ఘన సన్మానం జరిగింది. ఈ అభినందన సభకు కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా పదవీకాలం ముగిసిన సభ్యులను ఆయన సత్కరించి వారు అందించిన సేవలను అభినందించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తలారి వెంకట్రావు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికలన్నింటిలోనూ పార్టీ సత్తా చాటితే 2029లో జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను ఈ సభ వేదికగా ఆయన తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, పథకాలను అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో రోజురోజుకీ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల పట్టికను, చంద్రబాబు నాయుడు అమలు చేయని మోసపూరిత పథకాలను ప్రతి కార్యకర్త విధిగా ప్రతి ఓటరు వద్దకు వెళ్లి వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసిన నాడే మనకు విజయం సిద్ధిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వందలాది మంది కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సభను విజయవంతం చేశారు



# కొవ్వూరు మండలంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**



కొవ్వూరు, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :- కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, కమ్యూనిటీ సదుపాయాలను మెరుగుపరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ముందుగా ఆయన కొవ్వూరు మండల ఎంపీడీఓ కార్యాలయంలో నూతనంగా చేపట్టిన ఆధునికీకరణ పనులను ప్రారంభించారు. అనంతరం వాడపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. మండల పరిషత్ నిధులు రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. వాడపల్లి పంచాయతీ భవన సముదాయంలో రూ.45 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులతో పాటు, గ్రామ కచేరి చావిడిని ప్రారంభించారు. అలాగే రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మరో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు, రూ.15 లక్షలతో ఓసీ కమ్యూనిటీ హాల్‌కు నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వాడపల్లి గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కొవ్వూరు మండల ఎంపీపీ కాకర్ల నారాయుడు పదవీకాలం దిగ్విజయంగా పూర్తవుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, ఆళ్ల హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్, టి.వి. రామారావు, బేతిన నారాయణ, సూరపని చిన్ని, తేజ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు

# సేవా సంకల్ప అభియాన్ చిత్రలేఖన పోటీలు

కాట్రేనికోన, సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు :- దినపత్రిక) ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్ ఆధ్వర్యంలో '25 కోట్ల భారతీయ చిన్నారుల కలలు' అనే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కాట్రేనికోనలోని వాణి ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు చిత్రలేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ భవిష్యత్తు కలలను, ఆలోచనలను రంగుల చిత్రాల రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ మండల సమన్వయకర్త పోలవరపు వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యంగా నరేంద్ర మోదీ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సృజనాత్మక రంగాలను సైతం మెరుగుపరిచి విద్యార్థుల్లో అత్యుత్తమ ఫలితాలు తీసుకురావడంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని ఆయన వివరించారు. విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలించిన ఆయన, వారి అద్భుతమైన ఊహాశక్తిని ప్రత్యేకంగా కొనియాడారు. విద్యార్థి దశలో ఇలాంటి సృజనాత్మక పోటీల్లో పాల్గొనడం వల్ల వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి రావడంతో పాటు ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా బిజెపి కోశాధికారి గ్రంధి నానాజీ, నాయకులు కె వి ఎస్ ప్రసాద్, శిష్ట కృష్ణ, పెద్దింటి వ్యాసమూర్తి( తంబి) తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు



# పదేళ్లుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



రాజమండ్రి, సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు :- దినపత్రిక) స్థానిక 9వ డివిజన్ జయశ్రీ గార్డెన్స్ 4వ వీధిలో సుమారు పదేళ్లుగా స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. సదరు వీధిలోని సాయిలక్ష్మి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ వద్ద, నేతంజా బాయ్స్ హాస్టల్‌కు ఇరువైపులా రూ.24 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రెయిన్, కల్వర్టు నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వర్షంలో సైతం నగర పాలక సంస్థ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగో వీధి, మూడో వీధికి ఇంటర్‌కనెక్టింగ్‌గా ఉన్న ప్రాంతంలో పై నుంచి వచ్చే వర్షపు నీరు, వాడుక నీరు కిందకు చేరి నిలిచిపోతున్నాయని తెలిపారు. అక్కడి నుంచి నీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు దాదాపు పదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. స్థానిక ప్రజల సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పరిశీలించి, కాంట్రాక్టర్‌తో చర్చించి శాశ్వత పరిష్కారం చూపేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు అందిస్తున్న సహకారాన్ని ఆయన అభినందించారు. ప్రధాన రహదారుల అభివృద్ధితో పాటు వాటికి అనుసంధానంగా ఉన్న అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో ఇలాంటి దీర్ఘకాలిక సమస్యలు ఇంకా అనేకం ఉన్నాయని, వాటిని ఒక్కొక్కటిగా గుర్తించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తామన్నారు. అధికారులు, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. స్థానిక నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్, ప్రజలు ఆయన వెంట ఉన్నారు

# వైభవంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**చక్రస్నానంలో పాల్గొన్న జ్యోతుల నెహ్రూ కుటుంబం**

తిరుమల/జగ్గంపేట, సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు :-, దినపత్రిక) తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు చివరి రోజు అంగరంగ వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవాలు, శ్రీవారి పుష్కరిణిలో జరిగిన చక్రస్నాన మహోత్సవంతో సంపూర్ణమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ సుదర్శన చక్రానికి పవిత్ర పుణ్యస్నానం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ దివ్య ఘట్టాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలిరావడంతో పుష్కరిణి పరిసరాలు భక్తి పారవశ్యంతో మారుమోగాయి. ఈ పవిత్ర చక్రస్నాన కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ కుటుంబం, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుటుంబం ఆద్యంతం పాల్గొని శ్రీవారి చక్రస్నానాన్ని తిలకించారు. బ్రహ్మోత్సవాలు జరిగిన తొమ్మిది రోజుల పాటు జ్యోతుల కుటుంబం తిరుమలలోనే బస చేసి ఉత్సవాలను దగ్గరుండి విజయవంతం చేశారు. చివరి రోజు జరిగిన పవిత్ర చక్రస్నానంలో పాల్గొనడం ద్వారా వీరు బ్రహ్మోత్సవాలకు సంపూర్ణత చేకూర్చారు



# వైఎస్ జగన్ పేరున రూ. 66 వేలకు గణపతి లడ్డూ కైవసం

చాగల్లు, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :- తెలగ కాపు సంఘం ఆధ్వర్యంలో చాగల్లు గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రముఖ సినీ దర్శకుడు వి.వి. వినాయక్, ఆయన సోదరుడు సురేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా కమిటీ ప్రతినిధులు నిర్వహించిన లడ్డూ వేలంపాటలో వైఎస్సార్సీపీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరు మీద వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం పరిశీలకులు తోట రామకృష్ణ ఈ వేలంపాటలో పాల్గొని రూ. 66 వేలకు గణపతి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించినట్లు తెలిపారు. రాబోయేది కార్యకర్తల ప్రభుత్వమేనని, 2029లో పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు వారి స్థాయిని బట్టి సముచిత న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, శ్రేణులందరూ ఐక్యంగా శ్రమించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా, కొవ్వూరులో తలారి వెంకటరావును ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, ఎం.వి.ఆర్. రాజు, జుట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# పదవి అలంకారం కాదు బాధ్యత : బండ్రెడ్డి శ్రీలేఖ

తాళ్లపూడి, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :-



జెడ్పీటీసీగా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా తన పదవీకాలం ముగిసిన సందర్భంగా (పోసిన) బండ్రెడ్డి శ్రీలేఖ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ అనేది కేవలం తన ఒక్కరి విజయం కాదని, తన వెనుక ఉండి గెలుపు కోసం అహర్నిశలు పోరాడిన ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రతి వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యుడిదని ఆమె పేర్కొన్నారు. తనకు జెడ్పీటీసీగా అవకాశం కల్పించిన వనితకు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఉన్నతమైన అవకాశం ఇచ్చిన పార్టీ అధినేత జగనన్నకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన వెన్నంటి ఉండి రాజకీయంగా ఇప్పటి వరకు నడిపించిన తలారి వెంకట్రావ్‌కు, ముఖ్యంగా తనను ఆదరించి గెలిపించిన తాళ్లపూడి మండల ప్రజానీకానికి ఆమె పాదాభివందనం చేశారు. పదవి అనేది అలంకారం కాదని, అది ప్రజలు తమపై ఉంచిన బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. ఆ బాధ్యతను తాను కేవలం వైస్ చైర్మన్‌గానే కాకుండా, ఒక సాధారణ కార్యకర్తలా పార్టీ కోసం నెరవేర్చానని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తనకు ఎటువంటి పదవులు దక్కినా, ఎప్పుడూ ఒక కార్యకర్త లాగే పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పని చేస్తానని ఈ సందర్భంగా (పోసిన) బండ్రెడ్డి శ్రీలేఖ స్పష్టం చేశారు

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి

తాళ్లపూడి, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :-తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటనల నేపథ్యంలో, కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు బుధవారం బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించారు. తాళ్లపూడి క్లస్టర్ 1 కన్వీనర్ కూచిపూడి గణపతి తండ్రి కూచిపూడి సుబ్రహ్మణ్యం ఇటీవల అకాల మరణం చెందారు. అలాగే, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ దేశవతుల ప్రసాద్ పెద్దాపురం గ్రామంలో కాలువలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ రెండు ఘటనలపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, అన్నదేవరపేట చేరుకుని కూచిపూడి, దేశవతుల కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. కష్టకాలంలో ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే పరామర్శ కార్యక్రమంలో అన్నదేవరపేట గ్రామ నాయకులతో పాటు ఆళ్ల హరిబాబు, నాదేళ్ల శ్రీరామ్, బొడ్డు కేశవ, బొల్లిన నాగేంద్ర, దొంగ రామకృష్ణ, తాళ్లూరి ప్రసాద్, వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



# వైభవంగా విష్ణు సహస్రనామ నక్షత్రమాల పారాయణం



జగ్గంపేట, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :-స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం విష్ణు సహస్రనామ పారాయణం నక్షత్రమాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సుమారు 300 మంది మహిళలు ఏకధాటిగా 27 సార్లు ఈ పారాయణంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ వేడుక అత్యంత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, ఎమ్మార్వో జేవియర్ రమేష్, ఎలక్ట్రికల్ ఈఈ వీరభద్రరావు, ఎంపీడీవో చంద్రశేఖర్ హాజరయ్యారు. ప్రకృతి వైపరీత్యాలు తొలగిపోయి ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి బంగార్రాజు, కంచర్ల బాబు, వి నాగసత్య, బొండా వీర సత్య, బోండా నూకబాబు, దారా శ్రీనివాస్, మానేపల్లి వీర్రాజు గుప్తా, మహిళా సంఘం సభ్యులు కొత్త మాధురి రత్న ఆండాళ్, బోండా విజయ, మతంశెట్టి లావణ్య, మానేపల్లి రజిని, స్వాతి, ఇందిరా, రమాదేవి తదితరులు హాజరై పారాయణం నిర్వహించారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com